**Dr. Sravan Kumar Dasoju**
**MLC**
**Telangana Legislative Council**

H. No: 46, Aditya Empress Park
Shaikpet, Hyderabad - 500008
Mobile No: +91 9885039384

**తేదీ: ఫిబ్రవరి 14, 2026**

**గౌరవనీయులైన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గారు ,**

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (TSEC),**

**హైదరాబాద్.**

**విషయం: మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికలతో పాటు ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రజాస్వామ్య వ్యాపారీకరణ మరియు ప్రజాప్రాతినిధ్య చట్టం (RPA) ఉల్లంఘనలపై ఫిర్యాదు.**

అమ్మా!!

మన ప్రజాస్వామ్య వ్యవస్థ రోజురోజుకూ కుప్పకూలిపోతున్న తీరుపై నా ప్రగాఢ ఆవేదనను తెలియజేయడానికి ఈ లేఖ రాస్తున్నాను. ఇటీవల జరిగిన సర్పంచ్ మరియు మున్సిపల్ ఎన్నికల సరళిని గమనిస్తే, నల్లధనం వరదలా పారుతోంది. ఓటర్లను, చివరకు ఎన్నికల యంత్రాంగాన్ని కూడా ప్రలోభపెడుతున్న తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. ఫలితంగా, **ప్రజాస్వామ్యం ఒక 'వ్యాపార సంస్థ'గా మారిపోయింది. ఎన్నికల్లో కోట్లు పెట్టుబడి పెట్టడం.. గెలిచిన తర్వాత అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజాధనాన్ని లూటీ చేయడం అనే ఒక ప్రమాదకరమైన సంస్కృతి** రాజ్యమేలుతోంది.

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో జరిగిన ఒక ఉదంతం మన ప్రజాస్వామ్య మనుగడకే పెను ప్రమాదంగా మారింది. 'Way2News' వంటి మాధ్యమాల్లో వచ్చిన కథనాల ప్రకారం.. ఒక స్వతంత్ర అభ్యర్థి సుమారు ₹7 కోట్ల భారీ మొత్తాన్ని ఖర్చు చేసి, 200 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచినట్లు తెలుస్తోంది. ఒక్కో ఓటుకు ₹70,000 నగదు మరియు ప్రతి ఇంటికి 25 కిలోల బియ్యాన్ని ఎరగా వేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఇది ప్రజాప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం 'ముడుపులు' (Bribery) మరియు 'అనుచిత ప్రభావం' (Undue Influence) కిందకు వచ్చే తీవ్రమైన నేరం. అంతేకాకుండా, నగదు పంపిణీ అనేది భారత శిక్షాస్మృతి (IPC/BNSS) మరియు ఎన్నికల నియమావళికి (MCC) పూర్తి విరుద్ధం.

**Dr. Sravan Kumar Dasoju**
**MLC**
**Telangana Legislative Council**

H. No: 46, Aditya Empress Park
Shaikpet, Hyderabad - 500008
Mobile No: +91 9885039384

**ప్రజాస్వామ్యం "ఒక వ్యక్తి - ఒక ఓటు" అనే సిద్ధాంతంపై నిలబడి ఉంది. అంటే ఇక్కడ పేదవాడైనా, ధనికుడైనా సమానమే.** కానీ, ఎప్పుడైతే ఓటు విలువ ₹70,000 గా నిర్ణయించబడిందో, అది **ఇక రాజకీయ నిర్ణయం కాదు.. సంతలో సరుకుగా మారిపోయినట్లే!**

**బ్యాలట్ బాక్స్ నుంచి వేలం పాట దాకా: ప్రజాస్వామ్యానికిమరణశాసనం**

మొయినాబాద్ నుంచి మొదలుకొని రాష్ట్రమంతటా మనం చూస్తున్నది ప్రజల తీర్పు కాదు; ఇది మన రాజ్యాంగానికి పట్టిన **'పాదరసం' లాంటి విషం. ఇది నిశ్శబ్దంగా, వ్యవస్థీకృతంగా మన ప్రజాస్వామ్యాన్ని చంపేస్తోంది. పవిత్రమైన ఓటు పెట్టెను 'వేలం పాట' వేదికగా మార్చేశారు.** ఇక్కడ ప్రజల మనసు గెలిచిన వారు కాదు.. **అత్యధికంగా డబ్బు వెచ్చించిన వారే పీఠం ఎక్కుతున్నారు.** ఇది **రాజకీయ ప్రక్రియ కాదు.. మన ప్రజాస్వామ్య వారసత్వాన్ని ధనవంతులు చేస్తున్న 'కుట్రపూరిత ఆక్రమణ'. ఓటరు సంకల్పాన్ని పెట్టుబడిదారుల సంపద మింగేస్తోంది.**

**అవినీతి విషవలయం:**

స్థానిక ఎన్నికల కోసం ₹7 కోట్లు ఖర్చు చేసే వ్యక్తి ప్రజా సేవకుడు కాదు; అతను 'అవినీతి వ్యాపారి'. అటువంటి వ్యక్తికి సేవా దృక్పథం ఉండదు.. పెట్టిన పెట్టుబడిని వడ్డీతో సహా ఎలా వసూలు చేయాలన్నదే అతని ధ్యేయం. అంటే, రాబోయే ఐదేళ్ల పాలన కేవలం 'చట్టబద్ధమైన దోపిడీ'కి వేదిక కాబోతోంది.

**జవాబుదారీతనం అంతం:**

ఎప్పుడైతే ఓటరు నోటుకు అమ్ముడుపోతాడో, అప్పుడే పౌరుడికి, ప్రభుత్వానికి మధ్య ఉన్న నైతిక బంధం తెగిపోతుంది. ఓటు అమ్ముకున్న తర్వాత రోడ్లు, బడులు, తాగునీరు కావాలని అడిగే హక్కును ఓటరు కోల్పోతాడు.. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నుంచి నాయకుడు తప్పుకుంటాడు.

**విన్నపం:**

ఈ అవినీతి మురికి ఒక్క చోట మాత్రమే లేదు; వ్యవస్థ మొత్తం పాకిపోయింది. మెదక్ జిల్లాలో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి, కేవలం ఒక సర్పంచ్ సీటు కోసం **13 కోట్ల రూపాయలు** ఖర్చు చేశానని అత్యంత నిస్సిగ్గుగా, అహంకారంతో ప్రకటించుకున్నాడు. ఒక గ్రామ స్థాయి ఎన్నికకే 13 కోట్ల ధర పలుకుతుందంటే.. మనం చూస్తున్నది ప్రజాస్వామ్యం కాదు, అది ఒక **అంగడి సరుకు**. ఇక్కడ సామాన్యుడి గొంతు నొక్కేసి, అతడి ప్రాతినిధ్యాన్ని ధనవంతులు వేలం పాడుకుంటున్నారు.

**Dr. Sravan Kumar Dasoju**
**MLC**
**Telangana Legislative Council**

H. No: 46, Aditya Empress Park
Shaikpet, Hyderabad - 500008
Mobile No: +91 9885039384

కానీ ఈ మొయినాబాద్ ఉదంతం మీడియా లో ప్రాచుర్యం పొందింది. అందుచేత ఈ "మొయినాబాద్ మోడల్" గనుక రాజ్యమేలితే, సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేసే కాలం ముగిసిపోయినట్లే. కావున మేము ఈ క్రింది చర్యలను డిమాండ్ చేస్తున్నాము:

1. ***గెలిచిన ఈ అభ్యర్థి ఎన్నికల ఖర్చులు మరియు ఆస్తులపై ప్రత్యేక ఆడిటింగ్ నిర్వహించాలి.***
2. ***ఈ భారీ మొత్తంలో నిధులు ఎక్కడి నుండి వచ్చాయో అవినీతి నిరోధక శాఖ (ACB) చేత స్వతంత్ర విచారణ జరిపించాలి.***
3. ***ఖర్చుల వివరాలను తప్పుగా చూపినా లేదా అక్రమాలకు పాల్పడినా RPA సెక్షన్ 10A ప్రకారం సదరు అభ్యర్థిని వెంటనే అనర్హుడిగా ప్రకటించాలి.***

**ప్రజాస్వామ్యం ధనవంతుల పాలిట 'బంగారు గని'గా మారకూడదు. ఎన్నికలు వ్యాపారం కాకూడదు. ఈ రిపబ్లిక్ ఆత్మను కాపాడే అంతిమ రక్షకుడిగా ఎన్నికల సంఘం తక్షణమే స్పందించాలని కోరుతున్నాను.**

**ఇట్లు,**

**డాక్టర్ శ్రవణ్ కుమార్ దాసోజు**




**ఓటుకు రూ.70వేలు.. 200+ ఓట్ల మెజారిటీతో గెలుపు**

TG: రంగారెడ్డి(D) మొయినాబాద్ మున్సిపాలిటీలో ఓ ఇండిపెండెంట్ అభ్యర్థి ఓటుకు రూ.70వేలు, 25kgs బియ్యం పంచినట్లు ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. నిన్న వెలువడిన ఫలితాల్లో ఆయన 200కి పైగా ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ ప్రాంతం రియల్టర్లకు గోల్డ్ మైన్‌గా మారడంతోనే గెలుపు కోసం రూ.7కోట్ల వరకు ఖర్చు చేసినట్లు సమాచారం. స్వతంత్ర అభ్యర్థి కావడంతో ప్రధాన పార్టీల నుంచి ఆయనకు భారీ ఆఫర్ రావొచ్చనే టాక్ వినిపిస్తోంది.